భక్తులకు అన్నదానం

శామీర్‌పేట, మార్చి 9 : 9ఎస్ఎంపిటి1 : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని లక్ష్మాపూర్ మరకత రామలింగేశ్వర స్వామి, కేశవరం ఉమమహేశ్వరస్వామి ఆలయాల్లో దాతలు, అలియాబాద్ శివాలయంలో దాత కంటం కృష్ణారెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా ఉపవాస దీక్షను భక్తులు అన్నదాన కార్యక్రమంలో విరమించారు.

దరఖాస్తుల ఆహ్వానం

శామీర్‌పేట, మార్చి 9 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల(జగద్గిరిగుట్ట) శామీర్‌పేటలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి అయిన విద్యార్థులు, ప్రస్తుతం పరీక్షలు రాస్తున్న వారు టీజీఆర్‌డీసీ-సెట్ 2024 డిగ్రీ మొదటి సంవత్సరం చదివేందుకు వచ్చేనెల 12లోపు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. జగద్గిరిగుట్ట కళాశాలలో బీఎస్సీ(హానర్స్) కంప్యూటర్ సైన్స్ 4 సంవత్సరాల కోర్స్, సిరిసిల్ల కళాశాలలో బీఎస్సీ(హానర్స్) డీజైన్ అండ్ టెక్నాలజీ 4 సంవత్సరాల కోర్సులు, బీఎస్సీ ఫిజికల్ సైన్స్(సీబీసీఎస్), సబ్ మాథ్స్, ఫిజిక్స్, కెమెస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ జీయోలాజీ, బీఎస్ లైఫ్ సైన్స్(సీబీసీఎస్)లో మైక్రోబయోలాజీ, బయో టెక్నాలజీ, బాటనీ, జూవాలజీ, కెమెస్ట్రీ, బీకామ్ సీఏ, బీకామ్ బీఏ, బీఏ అండ్ బీబీఏ కోర్సులకు దరఖాస్తులు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు సంవత్సర కుటుంబ ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.లక్షా 50 వేలు, అర్బన్ ప్రాంతాల్లో రూ.2 లక్షలు ఉండాలన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 28న నిర్వహిస్తామని www.tswreis.ac.in లో దరఖాస్తు చేసుకోవచ్చునని వివరించారు.

రంజాన్ పండగకు సకల ఏర్పాట్లు

ముస్లిం మతపెద్దలతో ఎమ్మెల్యే 'బండారి' సమావేశం

కాప్రా, మార్చి 9: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మసీదుల వద్ద తగిన ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకుంటానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం సైనిక్‌పురిలోనిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముస్లిం మతపెద్దలతో కలిసి రంజాన్ పండుగ ఏర్పాట్లపై చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొనకుండా అన్ని ఏర్పాట్లు చేయిస్తానని, ఇందు కోసం జీహెచ్ఎంసీ, జలమండలి, శానిటేషన్, ఎలక్ట్రిసిటీ శాఖ అధికారులకు పలు సూచనలు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఉప్పల్ బీఆర్ఎస్ మైనార్టీ ఇన్‌చార్జి ఎం.కే. బద్రుద్దీన్, ఎండీ రహీం, షరీఫ్, ఇమ్రాన్ ఖాన్,ఎండీ రఫీక్,నయీమ్, గౌస్ ఉన్నారు.

ఆలయాల్లో సౌకర్యాలు కల్పిస్తాం

చర్లపల్లి: నియోజకవర్గ పరిధిలోని ఆలయాల్లో సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ నెహ్రూనగర్ తుల్జా భవానీ ఆలయం వద్ద శనివారం బాల్‌రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు నేమూరి మహేశ్‌గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష, కారదర్శులు కాసం మహిపాల్‌రెడ్డి, పెద్దాపురం కుమార్‌స్వామి, రాష్ట్ర కార్యదర్శి శేర్ మణెమ్మ, మహిళ అధ్యక్షురాలు శిరీషా రెడ్డి, కాలనీ అధ్యక్షుడు స్వామి, నాయకులు రహీం,యాకయ్య, రాజన్న, నర్సింహ్మ పంతులు, శ్రీను, సత్తెమ్మ, చిన్నారావు, దేవి రావు, మాట్లగిరి, ఊట్ల మొగులయ్య, తిరుమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ పండుగ ఏర్పాట్లపై ముస్లిం మతపెద్దలతో సమావేశమైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మాజీ మంత్రి మల్లారెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నేరేడ్‌మెట్, మార్చి 9: మాజీ మంత్రి మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని నేరేడ్‌మెట్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జీకే హన్మంతరావు, మదుసూదన్ రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

వైభవంగా మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం

మల్కాజిగిరి, మార్చి 9: మచ్చ బొల్లారంలో మల్లిర్జున స్వామి కల్యాణోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, పరమేశ్, రమేశ్, రాజు, కిరణ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న ఎంబీసీ మాజీ చైర్మన్ శ్రీధర్, కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్‌లో..

అతిపెద్ద ఇన్నోవేషన్ కేంద్రం

- విద్యార్థులు ఉద్యోగాలను సృష్టించాలి
- టీహబ్ ఇన్నోవేషన్ అకాడమిక్ మేనేజర్ స్వరూప

మేడ్చల్, మార్చి 9: దేశంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ కేంద్రం హైదరాబాద్‌లో ఉందని, విద్యార్థులు ఉద్యోగాలు సాధించే ప్రయత్నం చేయకుండా సృష్టించేందుకు కృషి చేయాలని టీ హబ్ ఇన్నోవేషన్ అకాడమిక్ మేనేజర్ స్వరూప గొర్రెపాటి సూచించారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం వికసిత్ భారత్ 2047లో భాగంగా 'ఎంపవరింగ్ స్టూడెంట్స్ బై లేవరైజింగ్ ఇన్నోవేషన్ ఫర్ డ్రైవింగ్ అకాడమిక్ సక్సెస్' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి చేయడానికి తీసుకువచ్చిన సంస్కరణలు ఎలా వినియోగించుకోవాలి అనే విషయంపై వికసిత్ భారత్ పని చేస్తుందన్నారు. టీ హబ్, టీ వర్క్స్, టాస్క్, వెబ్‌హబ్, టీఎస్ఐకే, ఆర్ఐసీహెచ్‌ల పనితీరును విద్యార్థులకు వివరించారు. ఎవరైనా కొత్త ఐడియాతో వస్తే వెన్నుతట్టి ప్రోత్సహించడానికి టీహబ్ సిద్ధంగా ఉందని ఆమె చెప్పారు.ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడం అమృత్ కాల్ వికసిత్ భారత్ 2 లక్ష్యం అన్నారు.

కళాశాలలో కల్పిస్తున్న నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, అకాడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి, ప్రోగ్రాం కో ఆర్డినేటర్లు డాక్టర్ సరిత, మాళవిక, పీఆర్వో రవి సుధాకర్,హెచ్‌వోడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

టీ హబ్ ఇన్నోవేషన్ అకాడమిక్ మేనేజర్ స్వరూపను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత

కీసరగుట్టలోని యాగశాల్లో యాగం చేస్తున్న వేద విద్యార్థులు

స్వామివారి దర్శనం కోసం వస్తున్న క్యూలో వేచిఉన్న భక్తులు

కీసరగుట్టలో మహన్యాస రుద్రాభిషేకం

- భక్తులతో కిటకిటలాడిన ఆలయం
- స్వామివారి దర్శనానికి భక్తుల క్యూ

కీసరగుట్టలో శివలింగాలకు అభిషేకం చేస్తున్న భక్తులు

కీసర, మార్చి 9: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామికి శనివారం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. శివభక్తులు ఉపవాస దీక్షను విరమించి స్వామివారిని తెల్లవారుజాము నుంచి దర్శించుకోవడానికి క్యూలైన్లలో వేచిఉన్నారు. కీసరగుట్ట పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. రాజగోపురం ముందున్న శివలింగాలకు ఆవుపాలు, నెయ్యి, తేనెతో భక్తులు ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ, ఈఓ నరేందర్,ఆలయ ధర్మకర్తలు, వంశపారంపర్య ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదానం సత్రం,రెడ్డి సంఘం,మూన్నూరుకాపు సంఘం, రాష్ట్ర వంశిరాజ్ సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. అదేవిధంగా పల్లవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిల్లీ పబ్లిక్ స్కూల్స్ సీఈవో మల్కయశస్వి ఉపవాస దీక్ష విరమించిన 10వేల మంది శివభక్తులకు పండ్లు, వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేశారు.

కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలి

మల్కాజిగిరి సర్కిల్ ఆనంద్‌బాగ్‌లోని స్వరరాగ సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కళాకారులు

మల్కాజిగిరి, మార్చి 9: తెలంగాణలో ఉన్న కళాకారులను ప్రభుత్వం పోత్సహించాలని జాతీయ వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షుడు ఎల్‌వీ చెన్నారావు అన్నారు. శనివారం మల్కాజిగిరి సర్కిల్ ఆనంద్‌బాగ్‌లోని బృందావన్ గార్డన్ హాల్‌లో 11న జరుగనున్న జాతీయ వాయిద్య కళాకారుల 'స్వరరాగ సమ్మేళనం' పోస్టర్‌ను ఆవిష్కరించిన కళాకారులు. ఈ సందర్భంగా జాతీయ వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షుడు ఎల్‌వీ చెన్నారావు మాట్లాడుతూ తెలంగాణలో వాయిద్య కళలు అంతరించి పోకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతరిచి పోతున్న కళలన బావితరాలకు అందజేయాల్సిన బాధ్యత అందరిపైన ఉందని అన్నారు. 11న జరిగే స్వరరాగ సమ్మేళనంలో జాతీయ స్థాయి కళాకులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నందిఅవార్డు గ్రహిత వినోద్ బాబు, హన్మంతరావు, శంకర్, ప్రీతం రామకృష్ణ, శ్రీనివాస్, పీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భవన్స్ వివేకానంద కళాశాల వార్షికోత్సవం

వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

నేరేడ్‌మెట్, మార్చి 9: సైనిక్‌పురిలోని భవన్స్ వివేకానంద కళాశాల 29వ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జీఎస్‌విఆర్‌కే. చౌదరి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ న్యూ ఢిల్లీ ఎం. జగదీష్ కుమార్, ఐఐఎంఆర్ హైదరాబాద్ డాక్టర్ తారా సత్యవతి, భారతీయ విద్యా భవన్ చైర్మన్ డి. ప్రభాకర్ రావు తదితరులు హాజరయ్యారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి.

శాంతివనం పార్కులో అగ్నిప్రమాదం

కాలిపోతున్న చెట్లు

పీర్జాదిగూడ,మార్చి9: పీర్జాదిగూడ కార్పొరేషన్ మేడిపల్లి శాంతివనంలో పార్కులో శనివారం అగ్నిప్రమాదం సంభవించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...కొందరు గుర్తు తెలియని ఆకతాయుల చేసిన పని వల్ల పార్కులో మంటలు చెలరేగి దట్టమైన పొగలు రావడంతో విషయాన్ని గమనించిన స్థానికులు పారెస్టు సిబ్బందికి తెలిపారు. వెంటనే ఫారెస్ట్ సిబ్బంది ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలు వ్యాపించకుండా అదుపులోకి తీసుకొచ్చారు.

నూతన కమిటీ ఏర్పాటు

నేరేడ్‌మెట్, మార్చి 9: సఫిల్‌గూడ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నెలవారి సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఏకగ్రీవంగా నూతన కమిటీ ఏర్పాటు జరిగింది. నూతన అధ్యక్షుడిగా కె. గురునాథ్, సెక్రటరిగా కే.నారాయణ, కోషాధికారిగా కుమార్‌బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్.నారాయణ, వైస్ ప్రెసిడెంట్ సాయిబాబు, జాయింట్ సెక్రటరిగా సత్తయ్య, మూర్తి, మధు, అప్పలస్వామి, అసిస్టెంట్ సెక్రటరిగా సుశీల్ కుమార్, లీగల్ అడ్వైజర్‌గా విద్యాసాగర్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి జనరల్ సెక్రటరి ప్రెసిడెంట్ ఆఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆఫ్ రైల్వేస్ రామకృష్ణమాచార్యులు ముఖ్య అతిథిగా హాజరై వారిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ స్థలం చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలి

చర్లపల్లి, మార్చి 9: కాప్రా సర్కిల్, కుషాయిగూడలోని కోట్లాది రూపాయల ప్రభుత్వ స్థలం పరిరక్షించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఉప్పల్ నియోజకవర్గం మానవ హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు, ఆర్టీఐ కార్యకర్త తాడూరి గగన్‌కుమార్ పేర్కొన్నారు. జమ్మిగడ్డలో ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని కుషాయిగూడ సర్వేనంబర్ 191/1లో పన్నెండు ఎకరాల స్థలాన్ని గతంలో స్టేడియం కోసం కేటాయించగా అప్పటి నుంచి కబ్జాలకు గురవుతూ 9ఎకరాల22 గుంటలు మిగిలిందన్నారు. స్థలాన్ని పరిరక్షించేందుకు ఫిబ్రవరిలో కంచె ఏర్పాటుకు టెండర్ పిలిచారని, టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు చేపట్టకపోవడంతో కోట్లాది రూపాయల భూమి కబ్జాలకు గురవుతుందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కబ్జాలకు గురైన భూమిని గుర్తించడంతో పాటు కంచెను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

సమస్యల పరిష్కారానికి కృషి

దుండిగల్, మార్చి 7: ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంభీపూర్ రాజును శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ సభ్యులు, ప్రజలు ఆయన కార్యాలయం వద్ద కలిశారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఎన్ఆర్ఎస్ఏ శాస్త్రవేత్తను జయ సక్సేనాను సన్మానిస్తున్న సీఎంఆర్ చైర్మన్ గోపాల్ రెడ్డి

సీఎంఆర్ సెట్‌లో జరిగిన వేడుకలను అధ్యాపకులతో కలిసి ప్రారంభిస్తున్న సినీ నటి నయని పావని

మేడ్చల్, మార్చి 9: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎన్ఆర్ఎస్ఏ శాస్త్రవేత్త జయ సక్సేనా సూచించారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్‌లో శనివారం మహిళా దినోత్సవం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జయ సక్సేనాను సీఎంఆర్ చైర్మన్ గోపాల్ రెడ్డి జయ సక్సేనాను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీఈవో అభినవ్ రెడ్డి, డైరెక్టర్ రాజిరెడ్డి, మహిళా రక్షణ విభాగం హెడ్ డాక్టర్ కవితారాణి, డీన్‌లు, హెచ్‌వోడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు. సీఎంఆర్ సెట్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో బిగ్‌బాస్ కాంటెంటెస్ట్, నటి నయని పావని పాల్గొని కేక్ కట్ చేశారు.

కార్యక్రమంలో కళాశాల చైర్మన్ చామకూర గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ వీఏ నారాయణ, కల్చరల్ హెడ్, కౌన్సిలర్ రోహిణి రెడ్డి, అధ్యాపకులు సౌజన్య, శాంతి, శృతి, విద్యార్థినులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

నేరేడ్‌మెట్, మార్చి 9: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని సైంటిస్టు అల్లంశెట్టి రఘుబాబు అన్నారు. శనివారం యాప్రాల్ మెహర్‌బాబా కాలనీలోని గరుడ బ్యాడ్మింటన్ అకాడమిలో అమరవీరుడు అల్లంశెట్టి సత్యనారాయణ స్మారకోత్సవాన్ని పురస్కరించుకొని అంతర్గత బ్యాడ్మింటన్ టోర్నీని నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు అకాడమీ నిర్వాహకులు వేణు చుక్కల, బొమ్మగాని వెంకట్‌ను అభినందించారు.ఏప్లస్ గ్రూపునుంచి విజయం సాధించిన నరేందర్, రేవంత్, ఏ గ్రూపు నుంచి అశోక్, ప్రశాంత్, బి గ్రూపు నుం చి చంద్రశేఖర్, అంజిలు, రన్నరప్‌గా నిలిచిన క్రీడాకారులు మహిపాల్ రెడ్డి, రితేష్, ప్రజీస్, భీమ్, శ్రీధర్, చంద్రమోహన్, అజయ్, ధనుంజయ్‌ను అభినందించి వారికి బహుమతులను అందజేశారు.

క్రీడాకారులకు బహుమతులను అందిస్తున్న సైంటిస్టు రఘుబాబు

ప్రజలకు అందుబాటులో ఉంటా..

యువజన సంఘాల నేతలతో సమావేశమైన కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ

దుండిగల్, మార్చి 9 : అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌క్రిష్ణ అన్నారు. ఈ మేరకు నియోజకవర్గం పరిధిలోని ప్రజలు,వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాలు,యువజన సంఘాల ప్రతినిధులు శనివారం శంభీపూర్‌లోని కార్యాలయంలో కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణను కలిశారు.ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. స్పందించిన కౌన్సిలర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఇతర రంగాలపై అవగాహన పెంచుకోవాలి

ఫుడ్‌ఫెస్ట్‌లో విద్యార్థులతో నిర్వాహకులు, అతిథులు

జగద్గిరిగుట్ట, మార్చి 9 : చదువులో రాణిస్తూ ఇతర రంగాలపై అవగాహన పెంచుకోవాలని విద్యావేత్తలు సూచించారు. రంగారెడ్డినగర్ బ్రైట్‌కాన్సెప్ట్ హైస్కూల్‌లో శనివారం కరస్పాండెంట్ వినోద్‌జాదవ్ ఆధ్వర్యంలో ఫుడ్‌ఫెస్ట్ నిర్వహించగా మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. నార్త్, సౌత్‌ఇండియన్ తోపాటు విదేశీ ఆహారపదార్థాలు ప్రదర్శించి వివరించారు. మెరుగైన ఆరోగ్యంకోసం మంచి పోషకాలున్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. కోల వెంకటేశ్, సీహెచ్ నర్సింహులు, శ్యాంప్రసాద్‌రాజు, మధు, స్కూల్ ఇన్‌చార్జి అయేషా పాల్గొన్నారు.

ట్రస్మా కూకట్‌పల్లి శాఖ అధ్యక్షుడిగా కమలాకర్‌రావు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 9 : తెలంగాణ రాష్ట్ర రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) కూకట్‌పల్లి మండల శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. శనివారం కూకట్‌పల్లిలోని భారత్ వికాస్ పరిషత్ వికలాంగ కేంద్రంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీ అధ్యక్షుడిగా జె.కమలాకర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా కె.రవి బాబు, కోశాధికారిగా ఎం.సుబ్రహ్మణ్యంలు ఎన్నికయ్యారు. వారు మాట్లాడుతూ.. కూకట్‌పల్లి మండల పరిధిలో గుర్తింపు పొందిన పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియకు వి.రామకృష్ణారావు, ఇన్నారెడ్డి లు పరిశీలకులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, సత్యనారాయణ, సుబ్బారెడ్డి, కమలాకర్, 85 పాఠశాలల కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రుల చెంతకు..

అల్లాపూర్, మార్చి9 : ఆడుకోవడానికి వెళ్లి అదృశ్యమైన బాలుడిని అల్లాపూర్ పోలీసులు వెతికిపట్టుకుని తల్లిదండ్రులకు అప్పగించా రు. ఇన్స్పెక్టర్ వెంకట్‌రెడ్డి వివరాల ప్రకారం ...అల్లాపూర్ డివిజన్ వివేకానందనగర్‌కు చెందిన కమల్‌సంగ్ అనే బాలుడు శనివారం ఉదయం 6.30 గంటలకు ఆడుకోవడానికి వెళ్లి తిరిగి రాలేదు. ఆందోళన చందిన బాలుడి తండ్రి బనవత్ జియర్ సింగ్ చుట్టుపక్కల ప్రాం తాలతో పాటు తెలిసిన వాళ్ల ఇండ్ల లో వెతినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగంలోకి ది గి.. గాలిస్తుండగా గాయత్రీనగర్ హ రిహర ఆలయం ప్రాంగణంలో ఒం టరిగా ఉన్న బాలుడిని గుర్తించి.. స్టేషన్‌కు తీసుకువెళ్లి తల్లిదండ్రులనుపిలిపించి అప్పగించారు.

పేకాటస్థావరంపై ఎస్‌వోటీ దాడి.. 8 మంది అరెస్టు

దుండిగల్,మార్చి 9 : పేకాటశిబిరంపై బాలానగర్ ఎస్‌వోటీ పోలీసులు దాడిచేసి..8 మందిని పట్టుకున్నారు. బాచుపల్లి పోలీసుల కథ నం ప్రకారం...నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్,బాచుపల్లి పరిధిలోని నైనిటాల్ టవర్స్‌లో పేకాటశిబిరం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎస్ఓటీ పోలీసులు శుక్రవారం అర్ధరాత్రి సదరు స్థావరంపై దాచేడి చేసి.. పేకాట ఆడుతున్న 8 మందిని పట్టుకున్నారు. వారి నుంచి 8 సెల్‌ఫోన్‌లతో రూ.29,300లను సీజ్‌చేసి బాచుపల్లిపోలీసులకు అప్పగించారు.

కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలు

మల్కాజిగిరి పార్లమెంట్ సీనియర్ కాంగ్రెస్ నేత కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డిని కూకట్‌పల్లి యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జి జిట్టా సునీల్‌కుమార్ యాదవ్ కలిసి పుష్పగుచ్చా న్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు నాగరాజు, శేఖర్‌గౌడ్, రామ్‌ప్రకాశ్ శర్మ, సుశీల్ యాదవ్, భుజంగరావు తదితరులున్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 9